KR TV
మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :32 | బుధవారం , 01 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## నేటిమాట

"ప్రపంచం కొత్త మాస్కు పెట్టుకున్నా,
గుండె లోపల మార్పు ఎంత?
సంవత్సరం కొత్తదైనా మనిషి
అంతరంగం మారనిదీ,
వాళ్ల కళ్లలో శాంతి కలగనిదీ,
ఏం లాభం?
-శ్రీశ్రీ '



# పవన్ వ్యాఖ్యలతో మండిపడుతున్న బీజేపీ నేతలు



**హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** ఒక్క ప్రకటనతో తెలంగాణ బీజేపీ మొత్తాన్ని సినీనటుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇరకాటంలోకి నెట్టేశారు. అల్లుఅర్జున్ విషయంలో పవన్ తాజాగా చేసిన వ్యాఖ్యలతో బీజేపీ నేతలు మండిపోతున్నారు. పుష్ప సినిమా రిలీజ్ సందర్భంగా అల్లుఅర్జున్ సంధ్యా ధియేటర్ కు వచ్చినపుడు తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఆ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా ఆమె కొడుకు శ్రీతేజ్ కోమాలోకి వెళ్ళాడు.

2 లో

# అత్యధిక కేసులున్న సీఎం రేవంత్... ధనిక సీఎం చంద్రబాబు



హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):దేశంలోనే అత్యధిక పోలీసు కేసులున్న సీఎంగా ఏ రేవంత్ రెడ్డి ముందున్నారు. రేవంత్ రెడ్డి 89 పోలీసు కేసులతో అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌పై 47, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై 32 కేసులు ఉన్నాయి.

2 లో

# కేటీఆర్ మాటలు బాధాకరం.. ఇండస్ట్రీని వివాదాల్లోకి లాగొద్దు




2 లో

**హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** 'కేటీఆర్ మాటలు బాధాకరం.. ఇండస్ట్రీని వివాదాల్లోకి లాగొద్దు'సినిమా పరిశ్రమ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

సినిమా పరిశ్రమ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడం కోసమే రేవంత్.. అల్లు అర్జున్ అంశాన్ని పెద్దది చేస్తున్నారని, సినిమా వాళ్లతో సమావేశమవుతున్నారంటే కేటీఆర్ ఆరోపించారు.

## కొండాపూర్‌లో అగ్నిప్రమాదం...

భయంతో అపార్ట్‌మెంట్ వాసులు పరుగులు



2 లో

## తుది తీర్పు వచ్చే వరకు

# కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్..
- తుది తీర్పు వచ్చే వరకు అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశం..



**హైదరాబాద్,31డిసెంబర్( క్రాంతి న్యూస్ ):**

ఫార్ములా-ఈ రేస్ కేసులో ఏసీబీ దాఖలు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ఏసీబీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పు వచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. గతంలో కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు.

ఈ కేసులో కేటీఆర్‌కు సెక్షన్ 409 వర్తించదని, ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరుగలేదని స్పష్టం చేశారు. సొంత ప్రయోజనాలకు ఆ నిధులను కేటీఆర్ వాడుకోలేదని.. మొత్తం వ్యవహారంలో కేటీఆర్ ఒక్క రూపాయి లబ్ధి పొందలేదని చెప్పారు. కేటీఆర్‌కు 409 అప్లయ్ చేస్తే.. గందరగోళం నెలకొనే అవకాశం ఉందని.. ఇకపై దేశంలో ఏ మంత్రి సైతం ఫైళ్లపై సంతకాలు చేయబోరన్నారు.

2 లో




# జనవరి 4న

## తెలంగాణ కేబినెట్ సమావేశం




2 లో

హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):జనవరి 4వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది.

## అసెంబ్లీలో చెప్పిన మెను వేరే..


# హాస్టల్‌లో మెను వేరే..

### : హరీశ్‌రావు




సిద్దిపేట ,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): నూతన సంవత్సర వేడుకలు విద్యార్థుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి బీసీ హాస్టల్‌లో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో బ్లాంకెట్స్, టీ షర్టులు పంపిణీ చేశారు.

2 లో



8 లో

## డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్..



2 లో

## రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ సీఎం..



## పేరు మార్చుకున్న ఎలాన్ మస్క్..!

2 లో



## చంద్రబాబుపై అంబటి విసుర్లు

2 లో



2 లో

## దోసుకొస్తున్న బుల్డోజర్లు

# తుది తీర్పు వచ్చే వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయొద్దు : హైకోర్టు ఆదేశం..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్,31డిసెంబర్(క్రాంతిన్యూస్): అందుకు బాంబే హైకోర్టు నుంచి ఇప్పటి వరకు అన్ని కేసుల ఉదాహరణలను అందజేస్తామని చెప్పారు. అనుమతి తీసుకోలేదనే విషయానికి సెక్షన్ 405 వర్తించదని చెప్పారు. కేటీఆర్ మంత్రిగా నిర్ణయం తీసుకున్నారన్నారు. బ్యాంకింగ్ చానల్స్ ద్వారానే నిధులు ఆర్గనైజింగ్ సంస్థకు వెళ్లాయని.. ఏసీబీ అధికారులు చెబుతున్న రూ.8కోట్లు సైతం కేటీఆర్ ఖాతాలోకి వెళ్లవని.. ఆ డబ్బులన్నీ నిర్వాహకులకు వెళ్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోర్టు బీఎన్ఎస్ వచ్చాక ఐపీసీ కింద ఎందుకు కేసు నమోదు చేశారని ఏసీబీని ప్రశ్నించింది. 14 నెలల కిందటనే నేరం జరిగిందని.. ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లుగా కోర్టుకు ఏసీబీ తరఫున ఏజీ తెలిపారు. డబ్బు చేరిన వ్యక్తిని నిందితుడిగా ఎందుకు చేర్చలేదని.. ఆ విదేశీ సంస్థ పేరు ఏంటని ప్రశ్నించింది. ఎఫ్ఈవో వివరాలను కేటీఆర్ తరపు న్యయవాది కోర్టుకు తెలిపారు. ఆ తర్వాత ఏసీబీ తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

రేసు వ్యవహారంలో ఒప్పందం జరుగక ముందే చెల్లింపులు చేశారని.. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46కోట్లు చెల్లించినట్లుగా చెప్పారు. రేసింగ్ వ్యవహారంలో సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేసినట్లుగా ఏజీ కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా కేసు విచారణ ఏ దశలో ఉందని కోర్టు ఏజీని ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. విచారణ జరిపితే అన్ని ఆధారాలు బయటపడుతాయని చెప్పారు. ఇప్పటికే ఫిర్యాదుదారుడైన దాన కిశోర్ వాంగ్మూలం నమోదు చేశామని ఏజీ చెప్పారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా? అని ప్రశ్నించింది. అయితే, ఎవరూ పిటిషన్లు దాఖలు చేయలేదని ఏజీ కోర్టుకు వివరించారు.

# అత్యధిక కేసులున్న సీఎం రేవంత్... ధనిక సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారతదేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా అవతరించారు. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా రూ.931 కోట్ల ఆస్తులను ప్రకటించారు.

చంద్రబాబు నాయుడు తర్వాత అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ఆస్తులు మొత్తం రూ.332 కోట్లు కాగా, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రూ.51 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేవలం రూ.15 లక్షల విలువైన ఆస్తులతో అతి తక్కువ సంపన్నురాలిగా నిలిచారు. జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షలు, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కోటి ఆస్తులను ప్రకటించారు.ధనిక సీఎం అయిన చంద్రబాబు నాయుడుకు రూ.10 కోట్ల అప్పులు ఉన్నాయి.

# కేటీఆర్ మాటలు బాధాకరం.. ఇండస్ట్రీని వివాదాల్లోకి లాగొద్దు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కాగా కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ ఫిలిం డెవెలప్‌మెంట్ ఛైర్మన్ దిల్ రాజు తీవ్రంగా ఖండించారు. సినీ పరిశ్రమను ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తనకు ఎంతో బాధ కలిగించాయన్నారు. రాజకీయ వివాదాల్లోకి ఇంస్ట్రీని లాగొద్దని సూచించారు. సీఎం రేవంత్‌తో సినీ పెద్దల భేటీ కూడా ఇండస్ట్రీ అభివృద్ధి కోసమేనని, అదే అజెండాగా ఆ సమావేశం జరిగిందని అన్నారు. ఈ మేరకు దిల్ రాజు తన ఎక్స్(ట్విట్టర్) ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు.

“తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం. సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని అందరికీ తెల్సిందే. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం గారు కాంక్షించారు. హైదరాబాదును గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా తీర్చదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించడం జరిగింది. కాబట్టి అనవసర వివాదాల్లోకి తెలుగు చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరిని కోరుతున్నాం.లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం” అని కోరారు దిల్ రాజు.

# దూసుకొస్తున్న బుల్డోజర్లు

## ☐మళ్లీ మ్మొదలైన హైడ్రా కూల్చివేతలు ☐ఖాజాగూడ చెరువులో అక్రమ కట్టడాలు నేలమట్టం ☐భారీగా పోలీస్ సిబ్బంది మోహరింపు

న్యూస్ డెస్క్,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా వందల కట్టడాలను నేలమట్టం చేశారు. అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేశారు. అయితే గత కొన్ని రోజులుగా హైడ్రా కూల్చివేతలకు బ్రేక్ పడగా.. తాజాగా కూల్చివేతలు మ్మొదలయ్యాయి. గచ్చిబౌలిలోని ఖాజాగూడ భగీరథమ్మ చెరువులో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. చెరువు బఫర్‌జోన్‌లోని నిర్మాణాలను హైడ్రా సిబ్బంది బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్నారు. కాగా ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువును పరిశీలించారు. అక్రమ కట్టడాలను గుర్తించి కూల్చివేతలకు ఆదేశాలివ్వగా.. పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు.

ఇక హైడ్రాకు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తారని కమిషనర్ ఏవీ రంగనాథ్ ఇటీవల ప్రకటించారు. త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్ నిర్మించాలని ప్రయత్నిస్తున్నట్లు రెండ్రోజుల క్రితం తెలిపారు. 2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పరిధిలో హైడ్రా పని చేస్తుందన్నారు. ప్రస్తుతం హైడ్రా పరిధిలో 1025 చెరువులున్నట్లు వెల్లడించారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు గుర్తించేందుకు సర్వే ఆఫ్ ఇండియా నుంచి ఇమేజ్ రికార్డులు సేకరించినట్లు తెలిపారు. శాటిలైట్ ఆధారంగా సేకరించిన డేటా కూడా తమ దగ్గరుందని చెప్పారు. చెరువులు మట్టితో నింపి ఎఫ్టీఎల్ పరిధి మార్చినా కూడా.. వాటిని గుర్తించేందుకు పని చేస్తున్నామన్నారు.

హైడ్రా కేవలం కూల్చివేతల కోసమే ఏర్పాటు చేసినట్లుగా సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని రంగనాథ్ మండిపడ్డారు. హైడ్రా చెరువులు పునరుద్ధరణ చేస్తుందని త్వరలోనే నిరూపిస్తామని చెప్పారు. జూలై 19వ తేదీకి ముందు కట్టిన వాటిని హైడ్రా కూల్చదని స్పష్టం చేసిన రంగనాథ్.. అనుమతులు లేకుంటే మాత్రం కూల్చేస్తామని వెల్లడించారు. నోటరీ ఉన్న స్థలాలు, ఆస్తులు కొనేటప్పుడు ప్రజలు కాస్త ఆలోచించాలని.. రెండు మూడు రకాలుగా వెరిఫై చేసి కొనాలని సూచించారు. అనుమతి లేని నిర్మాణాల్లో బిజినెస్ చేసేవాళ్లు.. నోటీస్ ఇచ్చిన వెంటనే ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇండ్లు, ప్లాట్స్ కొనే వారి కోసం.. ఆయా స్థలాలు బఫర్, ఎఫ్టీఎల్‌లో ఉన్నాయా లేవా చెప్పేందుకు హైడ్రాకు ఒక వెబ్ సైట్ ఏర్పాటు చేస్తామన్నారు.



# అసోంలో కాళీ అరెస్ట్



న్యూస్ డెస్క్,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాళీని అరెస్ట్ అయ్యాడు. కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని పోలీసులు అరెస్ట్ చేశారు.అ సోంలో కాళీని గుడివాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గుడివాడ తెలుగు దేశం పార్టీ కార్యాలయం, ఆ పార్టీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీని నిందితుడిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో కాళీ కీలక సూత్రధారిగా గుర్తించిన పోలీసులు.. అతడిపై ఇప్పటికే కేసు నమోదు చేశారు. ఈ కేసులో 13 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్ని పోలీసులు అరెస్ట్ చేయగా.. వారంతా రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా కాళీని గుడివాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తెలుగు దేశం పార్టీ నేతలు గుడివాడలో 2022 డిసెంబరు 26న పలుచోట్ల వంగవీటి రంగా వర్ధంతి నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

డిసెంబరు 25న మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావుకు కాళీ ఫోన్ చేసి టీడీపీ ఆధ్వర్యంలో రంగా వర్ధంతి నిర్వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.. తాము ఆ కార్యక్రమాన్ని నిర్వహించి తీరతామని చెప్పడంతో.. కాళీ చంపేస్తానని బెదిరించారని ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై 2022 డిసెంబర్ 25న కొడాలి నాని అనుచరులు పెట్రోల్ ప్యాకెట్లతో దాడి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడ టీడీపీ కార్యాలయానికి నిప్పంటించబోతుండగా వెంటనే పోలీసులు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది.

ఈ ఘటనపై గత ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకోకపోవడంతో.. ఇటీవల మళ్లీ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కొడాలి నాని అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు.. వీరిపై 143, 144, 145, 188, 427, 506, రెడ్ విత్ 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నాని అనుచరుల్ని ఇటీవల అరెస్ట్ చేయగా.. ప్రధాన అనుచరుడు కాళీ మాత్రం దొరకలేదు.. తాజాగా అసోంలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మాజీ మంత్రి కొడాలి నాని పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

## అసెంబ్లీలో చెప్పిన మెను వేరే..

# హాస్టల్‌లో మెను వేరే.. : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి



సిద్దిపేట ,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరు నెలల నుంచి కాస్మోటిక్ చార్జీలు రాకపోవడం అశ్చర్యాన్ని కలిగించిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు హాస్టల్‌కు వచ్చానన్నారు. మెస్, కాస్మోటిక్ చార్జీలు రాకపోవడం బాధాకరమన్నారు.

అసెంబ్లీలో చెప్పిన మెను వేరే ఉందని.. హాస్టల్‌లో మెను వేరే ఉందన్నారు. విద్యార్థులు ధరించే దుస్తులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని.. మీకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంలో ఉన్న వారితో మాట్లాడి అమలు అయ్యేలా చేస్తానన్నారు. నూతన సంవత్సరం అంటే విందు వినోదాలు కాకుండా ఉండాలని హాస్టల్ విద్యార్థులకు అవసరమైనవి ఇవ్వాలని చెప్పడంతో కార్యకర్తలు అందరూ ముందుకు రావడం సంతోషమన్నారు. విద్యార్థులు డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడకుండా ఉండాలని.. మంచిగా చదువుకోని తల్లితండ్రుల గౌరవం కాపాడాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాల వైపు వెళ్లడానికి చాలా మంది చూస్తుంటారని.. వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

తెలిసిన వారెవరైనా ఏదైనా మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్టు తెలిస్తే సార్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇటీవల ఆన్ లైన్ గేమ్ ఆడి ఇద్దరు కానిస్టేబుల్స్ ఆత్మహత్య చేసుకున్నారని.. విద్యార్థులు ఎవరూ ఆన్‌లైన్ గేమ్స్ బారినపడకూడదన్నారు. మన మాజీ మన్మోహన్ సింగ్, అబ్దుల్ కలాం లాంటి వారంతా వీధిదీపాల కింద చదువుకొని పైకి వచ్చారని.. ఫోన్‌లో గేమ్స్ ఆడుకుంటూ సమయాన్ని వృథా చేయకుండా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. 10వ తరగతి విద్యార్థులు బాగా చదవాలని.. ఉజ్వల భవిష్యత్ పది నుంచే ప్రారంభం అవుతుందన్నారు. ప్రత్యేక తరగతుల్లో సొంత ఖర్చులతో స్నాక్స్ ఏర్పాటు చేపిస్తానన్నారు. 10/10 సాధించిన విద్యార్థులకు ఐ ప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. డాక్టర్ చదవాలనుకునే విద్యార్థులను తాను చదివిపిస్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

# పేరు మార్చుకున్న ఎలాన్ మస్క్..!

న్యూస్ డెస్క్ ,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ తన పేరును మార్చుకున్నారు. తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన ఎక్స్ లో తన పేరును మస్క్‌కు బదులుగా 'కేకియస్ మాక్సిమస్' గా మార్చుకున్నారు. ఇది చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. ఆ పేరుకు అర్థం ఏంటా..? అని ఆరా తీయడం మొదలుపెట్టారు. అయితే, కేకియస్ అనేది ఓ క్రిప్టో కరెన్సీ టోకెన్. పలు బ్లాక్ చెయిన్ ప్లాట్‌ఫామ్స్‌లో ఇది అందుబాటులో ఉంది.కాగా, ఎలాన్ మస్క్ ఇటీవలే ఓ అరుదైన రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ వ్యక్తిగత సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈ కేబినెట్ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులు హాజరు కానున్నారు.కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ. 12000 ఆర్థిక సహాయం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపైన చర్చించే అవకాశం ఉంది.

# చంద్రబాబుపై అంబటి విసుర్లు

## తప్పుడు ప్రచారాలు చేసుకోవడం ఆయనకు అలవాటే..

అమరావతి:31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తప్పుడు ప్రచారాలు చేసుకుని పబ్బం గడుపుకోవడం సీఎం చంద్రబాబుకు అలవాటేనని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి– పనకచర్ల అనుసంధానం అనేది 280 టీఎంసీలతో నిర్మించాలని వైఎస్ జగన్ ఆలోచనకాగా చంద్రబాబు తన ఆలోచన అని ప్రచారం చేసుకోవడం దారుణమని అన్నారు.

తెలుగు తల్లి జలహారతి అనే నూతన కార్యక్రమం కూటమి నాయకులు జేబులు నింపుకోవడానికేనని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేపట్టిన పథకాలు తానే చేసినట్లు తప్పుడు ప్రచారాలు చేసుకోవడం బాబుకు అలవాటేనని వ్యాఖ్యనించారు. పోలవరం ప్రాజెక్టు రూపకల్పన చేసింది డాక్టర్ వైఎస్సార్ అని వెల్లడించారు.అధిక ధనవంతుల ముఖ్యమంత్రుల జాబితాల్లో చంద్రబాబు ముందంజలో ఉంటారని గతంలోనే వైసీపీ చెప్పిన విషయాన్ని గుర్తుకు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులున్న కేసులోనూ ముఖ్యమంత్రి తెలివిగా తప్పించుకున్నారని విమర్శించారు. రాష్ట్ర రహదారులపై టోల్‌టాక్స్ వసూలు చేయడం దుర్మార్గమైన విషయమని అన్నారు.

కూటమి ప్రభుత్వం ముణ్నాళ్ల ముచ్చటేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరునెలల కాలంలోనే వ్యతిరేకతను మూటకట్టుకుందని పేర్కొన్నారు. చంద్రబాబు అన్ని శాఖలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని దుయ్యబట్టారు.


## విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,

యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com


# కొండాపూర్‌లో అగ్నిప్రమాదం..

## భయంతో అపార్ట్‌మెంట్ వాసులు పరుగులు

హైదరాబాద్,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజరాజేశ్వరీ కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో ఉన్న ఫ్లాట్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఫ్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగా అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ సీఎం.. ఎందుకంటే..!



మణిపూర్ ,31 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెగల మధ్య గొడవలతో ఇటీవల మణిపూర్ అట్టుడికింది. ఈ ఏడాది ఆ రాష్ట్రంలో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రజలకు ఎంతో కష్టంగా గడిచిపోయిందని, ఎంతో మంది తమ కుటుంబాలను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

తెగల వైరంతో దాదాపు 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని బీరేన్ సింగ్ చెప్పారు. చాలామంది ఇళ్లను వదిలిపెట్టి పోయారని తెలిపారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని, 625 మంది నిందితులు అరెస్టయ్యారని చెప్పారు. పోలీసులు మొత్తం 5,600 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు.

అయితే గత నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొందని బీరేన్ సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తగినంత భద్రతా సిబ్బందిని పంపిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో పూర్తిస్థాయిలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన తప్పిదాలను క్షమించుదామని, చేదు జ్ఞాపకాలను మర్చిపోదామని చెప్పారు. అన్ని జాతుల ప్రజలు కలసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్త సంవత్సరంలో అందరం కొత్త జీవితాలను ప్రారంభిద్దామని బీరెన్ సింగ్ పిలుపునిచ్చారు.




# రాష్ట్ర ప్రజలకు

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జాటోతు హుస్సేన్ నాయక్

### జాతీయ ST కమిషన్ మెంబర్



ఎన్నో కష్టనష్టాలను ఆటుపోట్లను ఎదుర్కొని 2025 నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాణాపాయం లేకుండా ఇతరులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిబంధనలు పాటించాలి..

నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలి .. మద్యం తాగి వాహనాలు నడపరాదు..

మీ జీవితాల్లో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో పంచుకునే విధంగా ఉండాలి

మీ అందరికీ శుభం జరగాలి..

2025 సంవత్సరం మీ అందరికీ అంతా మంచే జరగాలి.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు..

# 37 సం:రాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో ఉద్యోగం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ 37 సం:రాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో పని చేసి మంగళవారం రోజున పదవి విరమణ పొందుతున్న యాళ్ల పుల్లయ్య,కు, భార్య, ఇద్దరు పిల్లలు, ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడమైనది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,వర్క్ షాప్ ఇంజనీర్స్ టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐ ఎన్ టి యు సి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ,లు పాల్గొని,వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో 33 కెవి లైన్ టవర్స్ ఎక్కి పనిచేయడంలో దిట్ట, ట్రాన్స్ఫార్మర్స్, మరియు



పి.టిలు,సీ,టీలు, పాత వాటి ప్లేస్ లో కొత్తవి ఏర్పాటు చేయడంలో వారి నైపుణ్యం, కనుపరుస్తూ శ్రద్దవహించి, ప్రొడక్షన్ ప్రోడక్టివిటీ లో సహయా సహకారలు అంది ఇవ్వడంలో వారు సిద్ధహస్తులు, రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యలతో, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని, ఈ సందర్బంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, వై రవి, బి.వెంకట్రాం, యు.రమేష్ బాబు, నాగ మోహన్, భానుచందర్, కృష్ణ,యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి, ఎం అశోక్, సంఘవిర. ఐమంత్స్, కాసర్ల మోహన్, మహేష్, చందులాల్, బి.గోపాల్, చంద్రశేఖర్, జయరాజ్, అధర్, గుమ్మడి మురళి, బాబు దిన్, ప్రభాకర్, రాజేందర్, గౌరీ వరప్రసాద్, తిరుపతి, ఎండి రహీం, రామాచారి (శ్రీనివాస్) కరుణాకర్, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, శాంతి కుమార్, నరేష్, రమేష్, బెల్లంకొండ, నరసింహారావు, తహెర్ అలీ బేగ్, పవన్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, జివిఎల్, డి సమ్మయ్య, పులి కుమార్ స్వామి, వెంకటస్వామి, రాజ్ కుమార్, ఎస్ మహేశ్వర రావు, గోగ్గిళ్ళ శ్రీనివాస్, సుందర్ రాజ్, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, సంధ్యారాణి, మునవర్, సిరాజ్, అఖిల్, శ్రీనివాస్, ఉమా, శ్రీకాంత్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): స్థానిక కొత్తగూడెం మేదరబస్తి లోని శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో ఈ రోజు నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కూల్ యాజమాన్యం ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్ ముందుగా బెలూన్ లను ఎగురవేసి , కేక్ కట్ చేసి ఈ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు.ప్లే స్కూల్ చిన్నారుల ఫాన్సీ డ్రస్ లు అలరించాయి.హై స్కూల్ విద్యార్థుల ఉపన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భం గా యాజమాన్యం మాట్లాడుతూ గడిచిన కాలం లో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఈ క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం అన్నారు.విద్యార్థులు తమ విలువైన కాలాన్ని వృదా చేయకుండా కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ లక్ష్యాలను సాదించాలని వారన్నారు.డైరెక్టర్ కవిత,ఉపాధ్యాయులు సంధ్య,రాంబాబు,సర్వేశ్వర రావు,కౌసర్ , రాం సింగ్ , అనుష , నాగమణి , రేష్మా నౌశిన్, జ్యోతి , శోభ, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కులాదరిత జనగణనతోనే సామాజిక న్యాయం



వికారాబాద్,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి మెమోరాండం పంపించడం జరిగింది. 1931 నుండి ప్రస్తుతం 2024 వరకు దేశంలో సగభాగం ఉన్న బీసీలకు కులగణన చేయకపోవడానికి వ్యతిరేకంగా దేశంలో కుల గణన చేయాలని జనాభా ప్రతిపదికన వారికి 52 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని దేశమంతటా భారత్ ముక్తి మోర్చా ఆర్ పి వి ఎం ఓబీసీ మోర్చా బి యం యం ఆధ్వర్యంలో, డిసెంబర్ 31 2024 నా దేశం అంతట భారత్ బంద్ అన్ని జిల్లాల్లో కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కి మేమరండం ఇచ్చారు, ఈవీఎంల ద్వారా పీపుల్ రిప్రెజంటేటివ్ యాక్ట్ 1951 కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును హత్య చేస్తుంది,కేంద్ర ఎన్నికల కమిషన్ 08అక్టోబర్ 2013న సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఈవీఎం మిషన్లో ద్వారా పారదర్శకమైన ఖచ్చితమైన ఎన్నికలు జరగవు అని సుప్రీంకోర్టు చెప్పిన కూడా సుప్రీంకోర్టు తీర్పును పాటించకుండా దేశ పౌరుల ఓటు హక్కును జీరో చేస్తుంది కేంద్ర ఎన్నికల కమిషన్ ఈవీఎంలకు వ్యతిరేకంగా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి ఓటు హక్కును కాపాడాలని కోరారు,కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచ్చితంగా వ్యాక్యలు చెయ్యడానికి వ్యతిరేకంగా దేశం లో అశాంతి కలిగి ఉన్నది,రాష్ట్రపతి కేంద్ర హెూం మంత్రి పై రాజ్యాంగబద్ధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును కాపాడవలసిందిగా విన్నపించారు.ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ ,దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్ బీఎంపీ పార్టీ మండల నాయకులు ఎం రవీందర్ నాయక్, బాబ్య నాయక్ ,భరత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షులు రాథోడ్ సూర్య నాయక్ బివి ఏం జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, కొర్ర బాలకృష్ణ నాయక్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొర్ మూర్ గ్రామపంచాయతీ డెవలప్ మెంట్ సభ నిర్వహించిన- అంతర్గాం తహసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్



రామగుండం,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం మండల కేంద్రంలోని టి టి ఎస్ అంతర్గాం, మురుమూరు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ పరిశీలన గ్రామసభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ ఆ గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి సమస్యలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా, గ్రామపంచాయతీలో గల వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల ద్వారా అలాగే గ్రామ ప్రజల ద్వారా ఆ ఊరిలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం ఆ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని నాతో కానటువంటి వాటిని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే గ్రామపంచాయతీలో గల సమస్యలను పరిష్కారం చేస్తానని అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ తెలిపారు. అనంతరం టిటిఎస్ అంతర్గాం గ్రామపంచాయతీ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మురుమూరు గ్రామపంచాయతీ ప్రజలు, సిబ్బంది ,మురుమూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన మల్ల రాకేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి కమల, గ్రామ సిబ్బంది అంతర్గాం తహసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంతర్గం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముందస్తుగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి అంతర్గాం మండలంలోని ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు టి టి ఎస్ అంతర్గం కార్యదర్శి అంకం రవికుమార్, మురుమూరు గ్రామ కార్యదర్శి కమల, వివిధ శాఖలకు సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోశాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక పరంగా విద్యా పరంగా మరియు పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు.ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



వికారాబాద్,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపును అందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలాషించారు.తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్ప గుచ్చాలు తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు.అధికారులకు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బ్లాంకెట్స్,విద్యార్థులకు ఉపయోగ పడే ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు బొకేలు, పుష్ప గుచ్చాలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# పదవి విరమణ ఆత్మీయ సభలో పాల్గొన్న మాజీ కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ గారు




హసన్ పర్తి ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఎంపీడీవో (ఈ టి సి) హసన్ పర్తి లోజూనియర్ ఫాకల్టీ లో పని చేస్తూన్న శ్రీ వి. సాయి చరణ్ గారు పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా హసన్ పర్తి డిఆర్డిఏ లో మంగళవారం ఏర్పాటుచేసిన పదవి విరమణ ఆత్మీయ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కూడా చైర్మన్ శ్రీ సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ గారు హాజరయ్యారు. అనంతరం సాయి చరణ్ గారికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు మాట్లాడుతూ ... .గత 34సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో వివిధ హెూదాల్లో పనిచేశారన్నారు. సాయి చరణ్ గారు ఏ మండలంలో పనిచేసిన మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఉద్యోగ కాలంలో ఎలాంటి మచ్చలేకుండా పనిచేసిన వ్యక్తి సాయి చరణ్ అని తెలిపారు.ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన పదవి విరమణ తప్పదని తెలిపారు.

## నూతన (ఎస్ ఐ )వి,శ్రీశైలం యాదవ్ ని కలిసి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.




వికారాబాద్,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం నూతన ఎస్ ఐ గా భాద్యతలు చేపట్టిన వి, శ్రీశైలం యాదవ్ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు వెంకటేశం, మార్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాఖం నర్సిములు, మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనను శాలువ కప్పి సన్మానించడం జరిగింది.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కొంతమంది యూవత చెడు వ్యాసనాలకు అలవాటు పడి, చెడు మార్గంలో నడుస్తున్నారని, వారిని మంచి మార్గంలోకి తీసుకు రావాలని కోరారు.

KR TV క్రాంతి

బుధవారం 01 జనవరి 2025



# ఆంధ్ర

## చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపిన అబ్కారీ శాఖ

### ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ




విజయవాడ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను ముమ్మరం చేసిన ఫలితంగా విభిన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలిగామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్), నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్)పై ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం చేపట్టిన దాడులు మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. గణాంకాల ప్రకారం, 2024 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ 14,539 ఐడి మద్యం, బెల్లం కేసులను గుర్తించిందన్నారు. 6,157 మందిని అరెస్టు చేయటమే కాక, 1,68,185 లీటర్ల ఐడి మద్యం, 381 వాహనాలు సీజ్ చేసామన్నారు. 61, 09, 472 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసామన్నారు. ఎన్‌డిపిఎల్ మద్యంకు సంబంధించి 8,681 , ఎన్‌డిపిఎస్ పరంగా 149 కేసులు నమోదు చేసి, 362 మంది నిందితులను అరెస్టు చేశామని రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. 4,983 కిలోల గంజాయి, 11.3 కిలోల ఓపియం గసగసాలు, 48 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ కల్లు వ్యాపారం నియంత్రణలో భాగంగా 266 కేసులు నమోదు చేసి 58 మందిని అరెస్టు చేసామని, 94 లీటర్ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకున్నామని స్పష్టం చేసారు. నూతన సంవత్సరం ఆగమన శుభవేళ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ అబ్కారీ శాఖ చేపట్టిన ప్రయత్నాలు గణనీయమైన ఫలితాలను ఇచ్చాయన్నారు. అక్రమ మద్యం, ఇతర నిషేధిత పదార్థాల అమ్మకాలు, పంపిణీని నిరోధించడానికి భవిష్యత్తులో సైతం అవిశ్రాంతంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి, అబ్కారీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసామని, ఎక్సైజ్ సంబంధిత నేరాల గురించి ఫిర్యాదులను స్వీకరించడానికి టోల్–ఫ్రీ నంబర్ (14405) అందుబాటులో ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను మద్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు నవోదయం 2.0 పేరిట ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో 2025 జనవరి 1వ తేదీన కూడా మద్యం దుకాణాలు, బార్‌ల పని వేళలను పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాల వారు విక్రయాలు జరుపుకునేందుకు ఉత్తర్వులు జారీ చేసారు. సాధారణ బార్ లతో పాటు ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బార్ లు, ఇన్–హౌస్ , ఈవెంట్ పర్మిట్ లైసెన్స్‌లు కలిగిన వారు రాత్రి ఒంటిగంట వరకు మద్యం సరఫరా చేయవచ్చు. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, ఐడీ మద్యం అమ్మకాలు అమ్మకాలపై గట్టి నిఘా ఉంటుందని మీనా స్పష్టం చేసారు.

## కొత్త సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ




విజయవాడ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): 2025 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభవేళ జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు మరింతగా ఆర్థికంగా బలపడేందుకు, ఆరోగ్యకర జీవితానికి ఈ కొత్త ఏడాది పునాది కావాలన్నారు.

## ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం

విజయవాడ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఎన్నికల హామీల అమల్లో భాగంగా వచ్చే ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.ఇబ్రహీంపట్నంలోని ఆర్టీసీ బస్ డిపోలో ఇబ్రహీంపట్నం నుంచి తిరుపతి, కొండపల్లి నుంచి విశాఖపట్నంకు నడిపే రెండు నూతన బస్సు సర్వీసులను శాసనసభ్యులు కృష్ణప్రసాదు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందన్నారు. కర్ణాటకలో, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా అక్కడి ప్రజా రవాణా సంస్థలు కొంత ఇబ్బందుల్లో పడ్డాయన్నారు. మన రాష్ట్రంలో కూడా అమలు కానున్న ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మహిళా సోదరీమణులు అవసరమైన మేరకే వాడుకోవాలన్నారు. అనవసరంగా బస్సుల్లో ప్రయాణం చేస్తే అది మన సంస్థకు, మన రాష్ట్రానికి కూడా నష్టమన్నారు. ఏపీఎస్ఆర్టీసీపై కొన్ని లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. అన్న ఎన్టీ రామారావు కిలో రెండు రూపాయలకు బియ్యం పథకాన్ని అమలు చేస్తే దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆ పథకాన్ని ఎన్నో రాష్ట్రాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం ఏదైనా పథకం అమలు చేస్తే దాన్ని అవసరం మేరకు సద్వినియోగం చేసుకోవాలి తప్పితే దుర్వినియోగం చేసుకోకూడదన్నారు. దానివల్ల ఆనతి కాలంలోనే ఆ పథకం అటకెక్కె అవకాశం ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా విజయవంతం కావాలని, దీని వల్ల ఆర్టీసీకి మంచి పేరు రావాలని ఆకాంక్షించారు.సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి, వాణిజ్య రాజధాని అయిన విశాఖపట్నంకు ఇక్కడి నుంచి నడుపుతున్న ఆర్టీసీ సర్వీసులు విజయవంతంగా కావాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి ఈ సర్వీసులు శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంపట్నం డిపో ప్రయాణికులకు అత్యుత్తమ సేవలందించడంలో ఎన్టీఆర్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నందుకు డిపో మేనేజర్ ని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే పనితీరును కనబరుస్తూ మరింత మెరుగైన సేవలు అందించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు కి ఘన స్వాగతం లభించింది. శాలువాలు కప్పి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత

### ప్రభుత్వంతో సామరస్య పూర్వక సంబంధాలు

### పోరాటబాట వదలను...అపరిష్కృత సమస్యలకు

### త్వరలో పరిష్కారం చూపుతా...ఏపి ఎన్జీజీఓ సంఘం ప్రతిష్టను పెంచుతా.

### ఈ పదవి బరువు కాదు బాధ్యత

### వైభవంగా జరిగిన ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ పదవీ ప్రమాణ స్వీకారం

విజయవాడ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మూడున్నర దశాబ్దాల క్రితం ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రవేశించి మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే శ్వాసగా వివిధ పదవులు నిర్వహించి నేడు సంఘంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ ఎన్జీజీఓ ప్రధాన కార్యదర్శిగా నన్ను ఆదరించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగ బాధ్యతలలో వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలోనూ వారి వెన్నంటే ఉంటానని ఏపీ ఎన్జీజీఓ నూతన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని జింఖానా గ్రౌండ్స్ లో మంగళవారం మధ్యాహ్నం అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో ఆయనతో సంఘం నూతన కార్యదర్శిగా అధ్యక్షులు కే శివారెడ్డి వేలాది మంది ఉద్యోగుల జయజయ ధ్వానాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు ఈ పదవిని నిర్వహించిన చౌదరి పురుషోత్తమ నాయుడు పదవి విరమణ చేస్తున్న నేపథ్యంలో నూతన కార్యదర్శి ఎన్నిక కో ఆప్షన్ విధానంలో రాష్ట్ర కార్యవర్గం నిర్వహించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యవర్గాలు విద్యాసాగర్ ఎన్నికను ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానాలు రాష్ట్ర కార్యవర్గానికి పంపించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గం విద్యాసాగర్ ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ఏపీ ఎన్జీజీవో సంఘంలో ఉద్యోగుల ఆదరాభిమానాలతో ఎన్నో పదవులు నిర్వహించానన్నారు. ఇప్పుడు చేపడుతున్న ఈ పదవి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తన కార్యాచరణ ఉంటుందన్నారు. తాను ఈ పదవిని బ రువుగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశు ద్ధితో బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అంశాలలో అవసరమైతే ఆందోళన బాట పడతామన్నారు. తనకంటే ముందు ఈ పదవిని నిర్వర్తించిన నాయకుల పనితీరు గుర్తుపెట్టుకుని మరింత బాధ్యతతో ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. దేశంలోని ఉద్యోగ సంఘాలలో ఏపీ ఎన్జీజీఓ సంఘానికి ఉన్న పేరు ప్రతిష్టలను పెంచుతానన్నారు. ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వంతో చర్చించి సానుకూలమైన ఫలితాలను ఉద్యోగులకు అందిస్తానన్నారు. ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను వేరువేరుగా వర్గీకరించి ఆయా అంశాలలో వేగవంతమైన ఫలితాలను పొందేలా తన పనితీరు ఉంటుందన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పరుచూరి అశోక్ బాబు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆంధ్రప్రదేశ్ మేధావుల సంఘం అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, ఏపీ ఎన్జీవో సహాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డివి రమణ, ఖాళీ నిర్వాహక కార్యదర్శి జగదీశ్వరరావు, కోశాధికారి రంగారావు, ఆర్టీసీ ఎన్ఎంయు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోరుకొండ సతీష్, ఎక్సైజ్ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు నరసింహులు, ఏఐటీయూసీ అధ్యక్షులు రవీంద్రనాథ్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు జానీ బాషా, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయుడు, ఎన్జిజిఓ సంఘం పూర్వ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, జి. నారాయణరావు, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమయాజులు, ఐటిఐ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమేష్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు సాంబశివరావు, రాష్ట్రంలోని 13 జిల్లాల అధ్యక్షులు కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంగళరెడ్డి, ఏలూరు జిల్లా నుంచి శ్రీనివాసరావు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాఘవరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఒంగోలు జిల్లా అధ్యక్షులు శరత్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సాయి, విజయనగరం జిల్లా అధ్యక్షులు కిషోర్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రామ మోహన్ తదితరులతోపాటు వివిధ జిల్లాల నాయకులు జేఏసీ నాయకులు తమ తమ కార్యవర్గాలతో సహా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన విద్యాసాగర్ ను విజయవాడ నగర శాఖ కార్యవర్గం మేళ తాళాలతో ప్రమాణ స్వీకార స్థలానికి భారీ ఊరేగింపుతో స్వాగతం పలికారు. ఒక సాధారణ ఉద్యోగిగా ప్రభుత్వ ఉద్యోగంతో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ఎన్జీజీఓ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలపర్తి విద్యాసాగర్ నేడు లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి ప్రధాన కార్యదర్శి పదవి చేపట్టే స్థాయికి చేరారు. ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన నేపథ్యం ఇదీ గుంటూరు జిల్లా పొన్నూరులో జన్మించిన ఈయన సైన్స్ లో గ్రాడ్యుయేషన్, ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అనంతరం 1987లో ఎన్.సి.సి. విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతల నిర్వహణతో ప్రారంభమైన ఉద్యోగ జీవితం... చిన్నతనం నుంచి వామపక్ష భావజాలం కలిగిన కుటుంబంలో పెరగడం వల్ల సహజంగా ఉన్న నాయకత్వ లక్షణాలతో 1992లో ఎన్జీవో అసోసియేషన్ లో విజయవాడ నగర శాఖ ఈసీ మెంబర్ గా ఏపీ ఎన్జిజీఓలో




తొలి పదవిని చేపట్టారు.తదుపరి జిల్లా ఎన్జీజీఓ శాఖలో రెండు పర్యాయాలు జాయింట్ సెక్రటరీగా, జిల్లా కోశాధికారిగా రెండు పర్యాయాలు పదవీ బాధ్యతలు నిర్వహించారు. 2005లో జిల్లా కార్యదర్శిగా, 2008 నుంచి జిల్లా సంఘ అధ్యక్షుడిగా, జిల్లా జేఏసీ చైర్మన్ గా...జిల్లా అధ్యక్షుడిగా ఆరుసార్లు ఏకగ్రీవంగా ఎన్నిక...విద్యాసాగర్ ఆధ్వర్యంలోనే విజయవాడలో బహుళ అంతస్తుల అధునాతన ఎన్జీజీఓ హోం నిర్మాణం, లిఫ్టు, సెంట్రల్ ఎయిర్ కండిషన్ లో సమావేశ మందిరాలు, గెస్ట్ హౌస్, అధునాతన సౌకర్యాలు గల భవంతిని నిర్మించడం, ఆ రోజుల్లో సంఘ భవనాల్లో రాష్ట్రంలో అదే ప్రథమం. ఉద్యమాలకు నెలవైన విజయవాడలో విద్యాసాగర్ పేరు నిబద్ధతగల నాయకుడిగా మార్మోగింది. సమైక్యాంధ్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో సంధానకర్తగా, వ్యూహకర్తగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఉద్యోగుల సమస్యలపై ప్రసార మాధ్యమాలలో నిర్వహించిన చర్చలలో తన వాగ్దాటితో చర్చలలో పాల్గొన్న ఇతర సంఘాలకు చెందిన నాయకులు సైతం విద్యాసాగర్ కు ఉన్న పరిజ్ఞానాన్ని ప్రశంసించడం కొసమెరుపు.ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వ అధికారులు, వివిధ శాఖల మంత్రులతో సైతం మంచి సంబంధాలు కలిగి ఉండటం, విస్తృతమైన నెట్వర్క్ ని కలిగి ఉండటం, ఏ అంశం మీదైనా అనర్గంగా మాట్లాడగలటం, ఉద్యోగుల సర్వీస్ విషయాలు మరియు సంబంధిత విషయాల తో పాటు అన్ని విషయాలలో సానుకూలమైన ఆలోచనలు, మనస్తత్వం కలిగి ఉండటం ఆయన బలాలు..చలో విజయవాడ ఉద్యమంలో స్థల ఎంపిక నుంచి ఏర్పాట్లు, వ్యూహాలు అన్నిటిలోనూ కీలక పాత్ర. ఉద్యమం సఫలీకృతం చేసే బాధ్యతను జేఏసీ చైర్మన్ లందరూ విద్యాసాగర్ కి మాత్రమే అప్పజెప్పడం అతని నాయకత్వ నిర్వహణకు నిదర్శనం. అది అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్ర చేయటానికి కారణమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలలో నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరత కలిగిన నాయకుడుగా గుర్తింపు...మూడు భాషల్లో అనర్గంగా ప్రసంగించగలగటం.ఏపీ ఎన్జీజీఓ సంఘంలో ఏ సమస్య వచ్చినా, చిక్కుముళ్ళు ఎదురైనా ట్రబుల్ షూటర్ గా దశాబ్దాలు తరబడి గుర్తింపు పొందారు. ఉద్యోగుల్లో అతి చిన్న ఉద్యోగి అయినా, కాంట్రాక్టు ఉద్యోగి అయినా, ఔట్సోర్సింగ్ ఉద్యోగి అయినా విస్తృతమైన పరిచయాలు, వారిలో ఒకరిగా మెలగడం...ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ స్వరోత్సవాలను విజయవాడలో ఐదు రోజులపాటు జయప్రదంగా నిర్వహించటం, 19వ రాష్ట్ర మహాసభలను విజయవాడలో నిర్వహించడం... తలపెట్టిన ప్రతి అంశంలోనూ చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహించి, కార్యక్రమాలను విజయవంతం చేస్తారనే పేరు రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగికి తెలుసు. పదవి చిన్నదైనా, పెద్దదైనా తన పనితీరుతో ఆ పదవికి వన్నెతెచ్చిన విద్యాసాగర్ వంటి నాయకులు నేటి కాలంలో అరుదుగా కనిపిస్తారని పలువురు వక్తలు ఇదే వేదికపై అభినందించారు.



## హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు కొత్త సంవత్సరపు వేళా పాటించవలసిన సూచనలు.




హసన్ పర్తి,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. మద్యము సేవించి మరియు అతివేగంగా అజాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపరాదు.బహిరంగ ప్రదేశాలలో అనుమతులు లేకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపరాదు.రహదారులపై వీధులలో అనుమతులు లేకుండా ఎలాంటి ఈవెంట్స్ నిర్వహించరాదు.అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో డీజే లు మరియు ఎలాంటి సౌండ్ సిస్టంలను వాడరాదు.మోటార్ సైకిల్స్ రాష్ డ్రైవింగ్ త్రిపుల్ డ్రైవింగ్ మీద కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది. ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా యాక్షన్ తీసుకొనడం జరుగుతుంది. ఎక్కడ కూడా రాత్రుళ్ళు గుమి గూడి బహిరంగ ప్రదేశాల్లో తాగడం నిషేధం.ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ రహదారులపై పోలీసు నిఘా బందోబస్తు ఉంటుంది. మైనర్ ( 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు గలవారు) డ్రైవింగ్ పై చాలా కఠినమైన చర్యలు ఉంటాయి

## భారీగా మొక్కలు నాటాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): మంగళవారం చుంచుపల్లి మండలం రామవరం లో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం బయట మొక్కల ప్లాంటేషన్ చేయడానికి స్థలాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. మాత శిశు ఆరోగ్య కేంద్రం బయట ఉన్నటువంటి 1.5 ఎకరాల కాళీ భూములు మొక్కలు నాటాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశంలో భారీగా మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు. ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాన్ని మూడు భాగాలుగా విభజించి ఔషధ మొక్కలు, సుందరీకరణ మొక్కలు మరియు భారీ వృక్షాలను నాటాలని అధికారులకు సూచించారు. మాతా శిశు కేంద్రానికి వచ్చే రోగులు మరియు ప్రజలకు నీడనిచ్చేలా మరియు ఆరోగ్య కేంద్రం అందంగా ఉండేలా సుందరీకరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షం నీరు నిలవకుండా, నీరు భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ డి ఈ రవి కుమార్ మరియు 8,9 వార్డు కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ దొంగని పట్టుకున్న హోం గార్డ్ కృష్ణ ని శాలువా తో సన్మానించిన జిల్లా ఎస్పీ, కే, నారాయణ రెడ్డి.




వికారాబాద్,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): వికారాబాద్ ఆర్ టీ సి బస్ స్టాండ్ లో మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తిని చాకచక్యంగా దొంగని పట్టుకున్న హోం గార్డ్ అధికారి కృష్ణ ను మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం లో, ఎస్పీ కే, నారాయణ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది.

## సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఈరోజు జిల్లా కార్యాలయంలో జిల్లాలోని ఐఎంఏ ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యులు వైద్యాధికారులతోసమన్వయ సమావేశం జరిగింది



సిద్దిపేట ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): వారు మాట్లాడుతూ, అన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రతి హాస్పిటల్లో సేవలకు సంబంధించిన సూచిక బోర్డులను తప్పకుండా ప్రదర్శించాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పి సి పి ఎన్ డి టి అనుసరించి, సేవలు అందించాలని, యాజమాన్యాలు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేదా రెన్యువల్స్ చేసుకోవాలన్న జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని, ప్రతి నెల హాస్పిటల్ లో నిర్వహించిన వివిధ ఆరోగ్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని హెచ్ఐఎంఎస్. హెచ్ ఐ ఎం ఎస్ పోర్టల్ (ఆన్లైన్) ప్రతి నెల రెండవ తారీకు లోపల సమర్పించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ కానీ స్కానింగ్ మిషన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ గడువు మూడు నెలల ముందు జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆస్పత్రుల వైద్య అధికారులు పాల్గొన్నారు.



## తొలి సిఎం కేసిఆర్ ను నిందించడం తప్ప కాంగ్రెస్ చేసింది ఏమి లేదు

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




రామగుండం,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించింది... 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెర్చవెర్చకుండా సంవత్సర కాలంగా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలైనా మహిళలకు 2500, వృద్దులకు 4 వేల ఫించన్ రైతు భరోసా రైతు బంధు విద్యార్థులు స్కూటీలు తదితర హామిలు 2025వ సంవత్సరంలోనైనా నేరవెర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.రామగుండం ప్రజలందరి ఆశీర్వాదం తో 2018లో ఎమ్మెల్యే గెలిచిన తర్వాత 2 సంవత్సరాల పాటు కారోనా మహమ్మరి ప్రజల జీవితాలను అతలకుతలం చేసిందని గుర్తుచేశారు. సందర్భంలో ప్రజలందరికీ అండగా నిలిచామన్నారు. అనాడు పెదప్రజలు ఆసుపత్రికి వెళ్లామన్నా సౌకర్యాలు లేవు... కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కార్పోరేట్ స్దాయి వైద్యం అందాలన్నా సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని మెప్పించి ఒప్పించి ఈ ప్రాంతానికి సింగరేణి సంస్థ ద్వారా 510 కోట్లతో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ వైద్యకళాశాలను, నర్సింగ్ కళాశాలను తన 5 ఎళ్ల కాలంలో విజయవంతంగా ఎర్పాటు చేయుంచామని చెప్పారు. మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్టాన్ని దేశానికే దిక్సూచి చేయాలని కేసిఆర్ 10 ఏళ్లు శ్రమించారన్నారు. దేశంలో ఎక్కువ లేని రైతు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసింది బి.ఆర్.ఎస్ పార్టీ తొలి సిఎం కేసిఆర్ అన్నారు. అభివృద్ధి చేస్తాం మార్పు తీసుకువస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఎళ్ల పాటు అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకువేళ్లినా తొలి సిఎం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం వారిపై నిలాపనిందలు వేస్తు మాటాలు మాట్లాడుతూ కాలం గడిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో కార్పోరేటర్లు బాదె అంజలి కల్వచర్ల కృష్ణ వేణీ జనగామ కవిత సరోజినీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ నాయకులు అచ్చే వేణు చెలకలపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్ పిల్లి రమేష్ మెతుకు దేవరాజ్ ఇరుగురాళ్ల శ్రావన్ నిట్టూరి రాజు ముద్దసాని సంధ్యా రెడ్డి ఆవునూరి వెంకటేష్ బొబ్బిలి సతీశ్ వెంకన్న కొడి రామకృష్ణ అల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు


## బంట్వారం నూతన ఎస్ ఐ శ్రీశైలం యాదవ్ ని కలిసిన, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, సయ్యద్ గౌస్, శ్రీనివాస్ లు.




వికారాబాద్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ):వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం నూతన ఎస్ ఐ గా భాద్యతలు చేపట్టిన వి, శ్రీశైలం యాదవ్ ను మంగళవారం భారత రాష్ట్ర సమితి పార్టీ బంట్వారం మండలం తొరమామిడి గ్రామ నాయకులు సయ్యద్ గౌస్, శ్రీనివాస్ లు మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనను శాలువ కప్పి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కొంతమంది యూవత చెడు వ్యాసనాలకు అలవాటు పడి, చెడు మార్గంలో నడుస్తున్నారని, వారిని మంచి మార్గంలోకి తీసుకు రావడంలో తమ వంతు కృషి చెయ్యాలన్నారు .లా అండ్ ఆర్డర్ అమలు చెయ్యడం లో, మా యూవత మీకు ఎల్లప్పుడూ అండగా ఉండి,సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## భావమేదైనా ‘స్టేటస్’లోనే..

**-తీరు మారిన నూతన పలకరింపు**
**-క్షణాల్లో వాట్సాప్ లో శుభాకాంక్షలు**




పెద్దవంగర,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): కాలం మారింది.. మాటలు కరువయ్యాయి.. ఆధునికత కొత్తపుంతలు తొక్కుతోంది. టెక్నాలజీ అన్ని రంగాల్లో ఊహించని విధంగా కాలుమోపింది. నాడు మనోభావాలను వ్యక్తం చేయాలంటే డిజిటల్ ప్లాట్ఫాం అందుబాటులో ఉండేది కాదు. నేడు స్మార్ట్ఫోన్ల రాకతో ఆలోచనలు సైతం స్మార్టుగానే మరాయి. ఇంకేముంది అందివ చ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించు కుంటున్నారు. క్షణాల్లో తమకు ఇష్టమున్నవారికి స్టేటస్ లోనే శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.

నెలరోజుల పాటు సందడే సందడి.






నూతన సంవత్సరం వచ్చిందంటే ఒకప్పుడు పోస్టు కార్డు సైజు గ్రీటింగ్స్, మ్యూజిక్ గ్రీటింగ్ కార్డులు సందడి చేసేవి. దేవుళ్లు, సీనరీస్, ఫ్లవర్స్, సినిమా హీరో బొమ్మలతో ఉండే కార్డుల వెనకాల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందమైన చేతిరాతతో రాసి నెలరోజులపాటు శుభాకాంక్షలు తెలిపేవారు. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. గ్రీటింగ్ కార్డుల స్థానంలో వాట్సప్ మెసేజ్లు, మెయిల్స్, ఫొటో షేరింగ్స్ వచ్చి చేరాయి. స్మార్ట్ఫోన్ మార్కెట్కు వచ్చి చేరడంతో గ్రీటింగ్ కార్డులకు ఆదరణ తగ్గింది. ఎలాంటి సమాచారమైన ఎంతటి దూరమైనా సెకన్లలో చేరవేసే పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో గ్రీటింగ్ కార్డులు ఓ గుర్తుగానే మిగిలిపోతున్నాయి.

క్షణాల్లోనే సమాచారం చేరుతుంది.

– సమాచారం ఏదైనా సామాజిక మాధ్యమం ద్వారా క్షణాల్లోనే చేరుతుంది. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటుంది. ఫోన్ ద్వారా సమాచారం వస్తుండడంతో ఎక్కువసేపు ఫోన్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ప్రభుత్వ పథకాలు జనోప యోగకరమైన పోస్టులు స్టేటస్ లో పెట్టుతాం.

– కొలుపుల గీత, పంచాయతీ కార్యదర్శి చిన్న వంగర.

# ఆరోగ్య క్రాంతి



## జుట్టు రాలే సమస్యకు తమలపాకులతో పరిష్కారం..!

హెల్త్ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ఉరుకులు, పరుగుల జీవితాలు.. కాలుష్యం, ఆహారపు అలవాట్ల కారణగా చిన్న వయసులోనే చాలామంది జుట్టు రాలే సమస్యలతో బాధపడుతున్నారు. చలికాలంలో ఈ సమస్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య పరిష్కారం కోసం చాలా మంది భారీగా ఖర్చు చేస్తుంటారు. ఆయన ఫలితం లేక ఆవేదన చెందుతుంటారు. అయితే ఎలాంటి ఖర్చు లేకుండా కొన్ని సహజ పద్ధతుల ద్వారా జుట్టును సంరక్షించుకునే అవకాశం ఉంది. జుట్టు రాలడాన్ని అరికట్టడంలో, జుట్టుకు సంబంధించి ఇతర సమస్యలను దూరం చేయడంలో తమలపాకులు బాగా పనిచేస్తాయి. అదెలాగో ఇప్పుడు చూద్దాం..



తమలపాకులు జుట్టు ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తాయి. తమలపాకుల్లో విటమిన్ ఎ, సి, బి1, బి2, పొటాషియం, థయామిన్, నియాసిన్, రైబోఫ్లావిన్, కొవ్వు ఆమ్లాలు, ఖనిజాలు లాంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని, చిట్లడాన్ని నివారిస్తాయి. తమలపాకులను ఉపయోగించడం ద్వారా తలలో దురద, తెల్ల జుట్టు సమస్య కూడా నయమవుతుంది. సమస్య పరిష్కారం కోసం తమలపాకులను ఎన్ని రకాలుగా వినియోగించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం..

**తమలపాకుల నీటితో**

తమలపాకుల నీరు జుట్టు సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. తమలపాకుల నీటిని తయారు చేయడానికి 15 నుంచి 20 తమలపాకులను ఒక పాత్రలో వేసి మరిగించాలి. తర్వాత ఆ నీటిని వడకట్టి చల్లార్చాలి. ఆ నీటితో జుట్టును వాష్ చేసుకోవాలి. అనంతరం తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. తమలపాకుల్లో యాంటీ మైక్రోబయల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు స్కాల్ఫ్ ఇన్ఫెక్షన్ సమస్యను దూరం చేయడంతోపాటు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**తమలపాకులతో**

హెయిర్ ఫాల్ సమస్యను తగ్గించడం కోసం తమలపాకులను నేరుగా కూడా తినవచ్చు. ఇందుకోసం ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 నుంచి 6 తమలపాకులను నమలాలి. లేదంటే తమలపాకుల నీటిని కూడా తాగవచ్చు. ఇందుకోసం 10 నుంచి 15 తమలపాకులను మరిగించి, ఆ నీటిని వడకట్టుకోవాలి. ఆ నీటిని తాగడంవల్ల జుట్టు రాలే సమస్య నియంత్రణలోకి రావడమే కాకుండా.. ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది.

**హెయిర్ మాస్క్‌తో**

తమలపాకులు, నెయ్యి హెయిర్ మాస్క్ కూడా జుట్టు రాలడాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ హెయిర్ ప్యాక్ జుట్టును ఒత్తుగా మారుస్తుంది. ఇందుకోసం ముందుగా 15 నుంచి 20 తమలపాకులను తీసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి, కొన్ని నీళ్లు కలిపి పేస్ట్ చేయాలి. ఆ పేస్టులో ఒక చెంచా నెయ్యి కలిపి, రెండింటిని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూసుకోవాలి. గంటపాటు ఆరనిచ్చి తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండు సార్లు ఇలాచేస్తే మెరుగైన ఫలితాలను చూడవచ్చు..

**తమలపాకుల నూనెతో**

తమలపాకుల నూనె జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఇందుకోసం కొబ్బరి నూనె లేదా ఆవాల నూనెను తక్కువ మంటపై మరిగించాలి. ఆ తర్వాత 10 నుంచి 15 తమలపాకులను ఆ నూనెలో వేసి మరికాసేపు మరిగించాలి. తమలపాకులు నల్లగా మారగానే మరిగించడం ఆపాలి. అనంతరం నూనెను చల్లార్చి, వడకట్టి ఓ బాటిల్‌లో తీసుకోవాలి. ఈ నూనెను జుట్టుకు రాసుకుని, రాత్రంతా అలాగే ఉంచి, ఉదయం తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలాచేస్తే జుట్టు రాలడం తగ్గి ఒత్తుగా పెరుగుతుంది

## వ్యాయామానికి తగిన సమయం ఏది?



హెల్త్ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): గుండె ఆరోగ్యంగా ఉండటానికి సాయంత్రం వేళల్లో వ్యాయామం చేస్తే మంచిదని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం పరిశోధకులు సుమారు 30,000 మంది పెద్దలకు సంబంధించిన సమాచారాన్ని దాదాపు ఎనిమిదేళ్లపాటు పరిశీలించారు. వీళ్లంతా కూడా అధికబరువుతోనో లేదంటే, టైప్ 2 డయాబెటిస్‌తోనో బాధపడుతున్న వాళ్లే కావడం గమనార్హం. ఈ సమాచారం నుంచి ఎనిమిదేళ్లు గడిచిన తర్వాత వ్యాయామం చేస్తున్న వాళ్లలో దాదాపుగా గుండె రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులు, మరణాల సంఖ్య.. వ్యాయామం చేయనివారితో పోలిస్తే చాలా తక్కువగా ఉందని తేలింది.


వీరిలో కూడా సాయంత్రం వేళ వ్యాయామం చేసినవాళ్లలో ఆరోగ్య సమస్యలు ఇంకా చాలా తక్కువగా ఉన్నాయట. అలాగని సాయంత్రం వ్యాయామం చేయడం లేదని ఆందోళన చెందవద్దని పరిశోధకుల మాట. ఎందుకంటే ఉదయం వేళ వ్యాయామం గుండె ఆరోగ్యానికి, నాణ్యమైన నిద్రకు, మేధాశక్తి పెరగడానికి, బరువు తగ్గడానికి మంచిదని కిందటి అధ్యయనాలు వెల్లడించాయి. కాబట్టి సమయం ఏదనే దానితో సంబంధం లేకుండా వ్యాయామం మాత్రం చేయాలని మాత్రం గుర్తుంచుకోవాలి.

## షుగర్ లెవల్స్ పెరగకూడదు అనుకుంటే రోజు ఉదయానే వీటిని తినండి

హెల్త్ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం దయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. చాలా మంది టైప్ 2 దయాబెటిస్ బారిన పడుతున్నారు. ఒకప్పుడు కేవలం వృద్ధాప్యంలో ఉన్నవారికే దయాబెటిస్ వచ్చేది. కానీ నేటి తరుణంలో యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక అంచనా ప్రకారం 2025 పూర్తయ్యే వరకు ప్రపంచ దయాబెటిక్ రోగులలో 80 శాతం మంది భారత దేశంలోనే ఉంటారని వెల్లడైంది. ఇక దయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. శారీరక శ్రమ చేయకపోవడం ప్రధాన కారణం అయితే ఆహారం ఇంకో ముఖ్య కారణం అని చెప్పవచ్చు. నేటి బిజీ యుగంలో చాలా మంది బయటి ఫుడ్‌కు, జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. దీర్ఘకాలంలో ఇది దయాబెటిస్‌ను తెచ్చి పెడుతోంది. ఆహారంలో మార్పులు చేసుకుంటే దయాబెటిస్‌ను వెనక్కి మళ్లించడం పెద్ద కష్టమేమీ కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**ఇడ్లీ, దోశ, పూరీ వద్దు..**

మనం తింటున్న ఆహారాల్లో చాలా వరకు కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటున్నాయి. అలాగే రీఫైన్డ్ ఆయిల్, రీఫైన్డ్ కార్బొహైడ్రేట్లు, మైదా వంటి వాటిని చాలా మంది తింటున్నారు. నూనె పదార్థాలను కూడా తింటున్నారు. ఇవన్నీ దయాబెటిస్‌ను తెచ్చి పెడుతున్నాయి. ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. కానీ ఫైబర్ లేని జంక్ ఫుడ్‌ను తింటున్నారు. ఇది కూడా దయాబెటిస్ వచ్చేందుకు కారణం అవుతోంది. ఇక సాధారణంగా మనం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో ఇడ్లీ, దోశ, పూరీ వంటివి తింటుంటాం. కానీ వీటిల్లో రీఫైన్డ్ చేయబడిన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది దయాబెటిస్ వచ్చేందుకు కారణమవుతుంది. కనుక ఉదయం తీసుకునే ఆహారం ఆరోగ్యవంతమైనది అయి ఉండాలి.



**తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ ఆహారాలు..**

తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ ఉండే ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే దయాబెటిస్‌ను అరికట్టవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం తినే ఆహారంలో పిండి పదార్థాలు తక్కువగా ఉండేలా చూడాలి. ప్రోటీన్లు, కొవ్వులు ఎక్కువగా ఉండేలా చూడాలి. దీని వల్ల షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. దీంతో దయాబెటిస్ నివారించబడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా కోడిగుడ్లు, పండ్ల రసాలు, పండ్లు, గ్రీన్ సలాడ్ వంటి ఆహారాలను తినాలి. ఇక సాధారణ ఆయిల్‌కు బదులుగా ఆలివ్ నూనెను వాడితే మంచిది. దీని వల్ల శరీరంలో క్యాలరీలు చేరవు. ఇది బరువు పెరగకుండా చూస్తుంది. బరువు నియంత్రణలో ఉండేలా సహాయ పడతుంది. అదేవిధంగా టమాటాలు, కొత్తిమీర, హెర్బల్ టీ వంటి ఆహారాలను తీసుకుంటే దయాబెటిస్‌ను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**కోడిగుడ్లు..**

అయితే సాధారణంగా కోడిగుడ్లు అంటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని చాలా మంది నమ్ముతారని, కానీ ఇందులో ఎంతమాత్రం నిజం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజుకు ఒక కోడిగుడ్డును తినడం వల్ల లాభమే కానీ నష్టం ఉండదని అంటున్నారు. కోడిగుడ్లలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. అధిక బరువు తగ్గేలా చేస్తాయి. శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అందుకని ఉదయం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకుంటే దాంతో షుగర్ వ్యాధి గ్రస్తులు ఆరోగ్యంగా జీవించవచ్చు. షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ కంట్రోల్‌లో ఉంటాయి.

# బెస్ట్ వుమెన్ క్రికెటర్స్ నామినేషన్స్‌ని ప్రకటించిన ఐసీసీ.. టీమిండియా నుంచి ఒక్కరికీ చోటు దక్కలే..!



స్పోర్ట్స్ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ ) 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ వుమెన్స్ క్రికెటర్స్ నామినేషన్ జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఒక్క ఇండియన్ వుమెన్ క్రికెటర్ సైతం చోటు దక్కించుకోలేకపోయింది. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు, న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కెర్, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ట్ పేర్లు ఉన్నాయి. టీమిండియా తరఫున స్మృతి మంధాన ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. అయినా కూడా బెస్ట్ ప్లేయర్‌గా అవార్డుకు నామినేట్ కాలేకపోయింది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు చాలాకాలంగా చాలాకాలంగా బ్యాట్‌తో అద్భుతాలు చేస్తుందని ఐసీసీ పేర్కొంది. ఐసీసీ వుమెన్స్ ర్యాంకింగ్స్‌లో వన్డేలతో పాటు టీ20ల్లోనూ బ్యాట్స్‌వుమెన్, ఆల్ రౌండర్స్‌లో టాప్-10 ప్లేయర్లలో చమరి కొనసాగుతున్నది. బ్యాట్‌తో పాటు బంతితోనూ సత్తా చాటుతుంది. ఆమె ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు 30 వికెట్లు పడగొట్టింది.

ఈ ఏడాది మహిళా క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన క్రీడాకారిణిగా చమరి తన స్థానాన్ని నిలుపుకున్నది. చమరి తొమ్మిది వన్డేల్లో 65.42 సగటుతో 458 పరుగులు చేసి, తొమ్మిది వికెట్లు పడగొట్టింది. 21 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 720 పరుగులు చేసి.. 21 వికెట్లు తీసింది. అమేలియా కెర్ తన అద్భుతమైన ఆటతీరుతో ఇక న్యూజిలాండ్ వుమెన్స్ టీమ్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలుపవడంతో కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్డ్ వన్డేలతో పాటు టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా పనులు చేసి బెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో నిలిచింది. వోల్వార్డ్ 12 వన్డేల్లో 87.12 సగటుతో 697 పరుగులు చేసింది. అత్యధిక స్కోరు 184 నాటౌట్. మూడు టెస్టుల్లో 223 పరుగులు చేసింది. 9 టీ20 మ్యాచ్‌లలో 39.58 సగటుతో 673 పరుగులు చేయగా.. బెస్ట్ స్కోర్ 102. అలాగే, ఆస్ట్రేలియా క్రికెటర్ అన్నాబెల్ సదర్లాండ్ సైతం అవార్డు రేసులో నిలిచింది. ఈ ఏడాది 12 వన్డేల్లో 369 పరుగులు, 13 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.

# యువ ఆల్‌రౌండర్ నితీశ్‌రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తిన సునీల్ గవాస్కర్..!



స్పోర్ట్స్ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డిని మాజీ కెప్టెన్ సునీల్ గవార్కర్ ప్రశంసలతో ముంచెత్తారు. భారత క్రికెట్ షైనింగ్ స్టార్‌గా పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కష్టాల్లో ఉన్న సమయంలో నితీశ్ అద్భుత సెంచరీ సాధించాడు. నితీశ్‌కు టెస్టు కెరీర్‌లో ఇదే తొలి సెంచరీ. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులు చేశాడు. అయితే, ఈ ఇన్నింగ్స్‌తో జట్టును గెలువలేకపోయింది. హార్దిక్‌తో నితీశ్‌ను గవాస్కర్ పోల్చారు. తొలినాళ్లలో హార్దిక్ కంటే నితీశ్ చాలా బెటర్ అని చెప్పారు. స్పోర్ట్స్ వెబ్‌సైట్ కాలమ్ రాశారు. యువ స్టార్‌లలో ఒకరైన నితీశ్‌కుమార్ రెడ్డిని మెల్‌బోర్న్ టెస్ట్ తెరపైకి తెచ్చింది. హైదరాబాద్ ఫ్రాంచైజీకి ఆడుతున్న సమయంలోనూ భారత క్రికెట్ జట్టు అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్‌తో పాటు ఫస్ట్ క్లాస్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నితీశ్‌కు టెస్ట్ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. నితీశ్ పెర్త్, అడిలైడ్ టెస్టుల్లో 40 కంటే ఎక్కువగా పరుగులు చేశాడు. కానీ, తొలిసారిగా మెల్‌బోర్న్ టెస్టులో 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఆ తర్వాత దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమయ్యాడు. ఆస్ట్రేలియాలో టెస్టుల్లో సెంచరీ చేసిన మూడో అతి పిన్న వయస్కుడిగా నితీశ్ నిలిచాడు. సచిన్ టెండూల్కర్, రిషబ్ పంత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. మెల్‌బోర్న్ టెస్ట్ నితీశ్‌రెడ్డికి ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే సెంచరీ సాధించిన సమయంలో నితీశ్‌రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి సైతం అక్కడే ఉన్నారు. సెంచరీ తర్వాత ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా గవాస్కర్ స్పందిస్తూ.. పెర్త్‌లో అరంగేట్రం మ్యాచ్‌లో నితీశ్ పరిస్థితిని అర్థం చేసుకొని ఆడే క్రికెటర్ అని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రతి టెస్ట్ మ్యాచ్‌లో రోజురోజుకు రాణించాడని.. మెల్‌బోర్న్‌లో భారత జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో సెంచరీ సాధించి జట్టులో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంలో సక్సెస్ అయ్యాడని చెప్పారు. హార్దిక్ టెస్ట్ క్రికెట్‌కు దూరమైన నాటి నుంచి మీడియం పేస్‌లో బౌలింగ్, బ్యాటింగ్ చేయగల ఆల్ రౌండర్ కోసం భారత్ వెతుకుతోందని.. నితీశ్ బౌలింగ్ ప్రస్తుతం పురోగమిస్తుందని పేర్కొన్నారు. కెరీర్ మొదట్లో హార్దిక్ కంటే నితీశ్ మెరుగ్గా కనిపించాడని చెప్పారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో నితీశ్ ఇప్పటి వరకు 294 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు పడగొట్టాడు.

# టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడా..?



స్పోర్ట్స్ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గత కొద్దికాలంగా పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలోనూ తన చెత్త ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ సిరీస్ తర్వాత కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రోహిత్ వరుస వైఫల్యాల నేపథ్యంలో పలువురు మాజీలతో పాటు అభిమానులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. రోహిత్ టెస్టుల్లో కొనసాగడం అవసరమా? అంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐతో పాటు సెలెక్టర్లు సైతం ఈ విషయంలో గురించి మాట్లాడినట్లుగా తెలుస్తున్నది. రోహిత్ తన మనసును మార్చుకునే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయని తెలుస్తున్నది. రోహిత్ ఎప్పుడు తిన నిర్ణయాన్ని ప్రకటిస్తాడన్న విషయంపై స్పష్టమైన సమాచారం లేదు. కానీ, జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా మొదలయ్యే ఐదో టెస్ట్ అనంతరం రిటైర్మెంట్‌పై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నట్లుగా సమాచారం.ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కి అర్హత సాధించకపోతే.. టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలిగితే.. రోహిత్ అప్పటి వరకు కొనసాగేలా సెలెక్టర్లు ఒత్తిడి తీసుకువచ్చేందుకు అవకాశాలున్నాయి. నాలుగో టెస్ట్ ఓటమి తర్వాత టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు కాస్త దూరమైంది. ప్రస్తుతం, ఫైనల్ ఆశలు కాస్త ఉన్నా.. అది ఇతర జట్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో పరాజయం అనంతరం రోహిత్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నాడు. గతంలో ఏం జరిగిందో ఆలోచించాల్సిన అవసరం లేదని.. సహజంగానే కొన్ని ఫలితాలు తమకు అనుకూలంగా లేదన్నాడు. బాక్సింగ్ డే టెస్ట్‌లో ఓటమి తనకు మానసిక వేదనను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అనుకున్నది చేయలేని సమయంలో.. మానసిక సంఘర్షణ ఉంటుందని రోహిత్ పేర్కొన్నాడు. బాక్సింగ్ డే టెస్టు నిరాశపరిచిందన్న రోహిత్.. మ్యాచ్‌లు గెలిచేందుకు మార్గాలు ఉంటాయని.. వాటిని అన్వేషించలేకపోయామని చెప్పుకొచ్చాడు. చివర వరకు పోరాడాలని నిర్ణయించినా.. దురదృష్టవశాత్తు అలా చేయలేకపోయామని చెప్పాడు.

మూడు టెస్టుల్లో 31 పరుగులు

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల్లో రోహిత్ 31 పరుగులు చేశాడు. బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన మ్యాచుకు రోహిత్ దూరమయ్యాడు. రోహిత్ గైర్హాజరీలో మిస్టరీ బౌలర్ కెప్టెన్‌గా కొనసాగాడు. తొలి టెస్ట్‌లో 295 పరుగుల తేడాతో తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించింది. అడిలైడ్‌లో జరిగిన టెస్టుతో మళ్లీ టీమిండియాతో రోహిత్ చేశాడు. డే-నైట్ టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైంది. ఆ తర్వాత గబ్బా, మెల్‌బోర్న్‌లో టెస్టుల్లోనూ పరాజయం తప్పలేదు. రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌లో 6.20 సగటుతో 31 పరుగులు చేశాడు. వరుసగా ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి 3, 6, 10, 3, 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఏ విదేశీ కెప్టెన్‌కైనా అత్యల్ప సగటు ఇదే. ఓ వైపు జట్టు ఓటమి.. మరో వైపు రోహిత్ ప్రదర్శనపై విమర్శలు వెల్లువెత్తుతుండడంతో రోహిత్ రిటైర్మెంట్‌కు సిద్ధమయ్యాడని తెలుస్తున్నది. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించకపోతే సిడ్నీ టెస్ట్ తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలున్నట్లుగా పలు నివేదికలు పేర్కొన్నాయి.



# సినిమా న్యూస్

## ఈ ఏడాది ఇదే బెస్ట్ మూవీ.. అమరన్‌పై జాన్వీ కపూర్ రివ్యూ

మూవీ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.



## తనవల్లే ఆ అవకాశం వచ్చిందంటూ.. సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ్

మూవీ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): 'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది.'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని... అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజ్ఞతలు తెలిపింది.






## 2025 లక్కీ ఇయర్

మూవీ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.



## డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్.. న్యూ ఇయర్ వేళ ప్రభాస్ వీడియో మెసేజ్!

మూవీ న్యూస్ ,31 డిసెంబర్ (క్రాంతి న్యూస్ ): న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు.లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com